ప్రకాశం జిల్లా తేది: 27.09.2022

గతంలో 10 కేసుల్లో నిందితులుగా ఉన్న అంతర రాష్ట్ర ఘరానా దొంగల ముఠాను చాకచక్యంగా పట్టుకున్న ప్రకాశం జిల్లా పోలీసులు

నిందితులను అరెస్ట్ చేయటం చేసి చోరీ సొత్తు రికవరీ చేసిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ గారు

కేసుల వివరాలు:

1) ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ Cr.No. 499/2022 U/S 454, 380 I.P.C: ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్ లో శ్రీనగర్ కాలనీ లోని 1 వ లైన్ లోని దొరై రాజు ఇంటిలో తేది.20.07.2022 న మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని దొంగలు ఇంటి మెయిన్ డోర్ పగలగొట్టి ఇంటిలోని 140 గ్రాముల బంగారం మరియు Rs.7.5 లక్షల డబ్బును దొంగలించుకొని పోయినారు.

2) మద్దిపాడు పోలీస్ స్టేషన్ Cr.No.182/2018 u/s 457, 380 IPC: ప్రకాశం జిల్లా, మద్దిపాడు గ్రామంలో పోలా మస్తాన్ ఇంటిలో తేది.18.11.2018 న రాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు ఇంటి మెయిన్ డోర్ పగలగొట్టి ఇంటిలోని 28 గ్రాముల బంగారపు చైన్ ను దొంగలించుకొని పోయినారు.

దొంగిలించిన చోరీ సొత్తు:- పై రెండు కేసులలో 168 గ్రాముల బంగారం (21 సవర్లు), నగదు 7,50,000/-
ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ గారు ఈ దొంగతనం కేసులను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఒంగోలు డిఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో ఒంగోలు తాలూకా సీఐ శ్రీనివాసరెడ్డి మరియు SI ఏం. దేవకుమార్ మరియు సిబ్బంది కలసి ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేయగా పోలీసులు విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా దర్యాప్తు కొనసాగిస్తూ సంఘటన ప్రాంతంలో సేకరించిన ఆధారాల సాయంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, ముమ్మర దర్యాప్తు చేసి నిందితులను తేదీ:27/09/2022 ఉదయం 09.00 గంటల సమయంలో ఒంగోలులోని కిమ్స్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద అరెస్ట్ చేసినారు.

NAMES OF THE ACCUSED ARRESTED:

1. సుబిద్ అలీ ఖాన్ S/o హమీద్ ఖాన్, 45 సం.లు, ముస్లిం, బంకరి, బక్రి గ్రామం, చందనేశ్వర్ బజార్, సౌత్ 24 పరగణాలు జిల్లా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రము, 2. జుమ్రతి మొల్ల S/o.బిలాల్ మొల్ల, 29 సం.లు, ముస్లిం, దేబెంద్ర చంద్ర దెయ్ రోడ్, టాంగ్రా, సౌత్ 24 పరగణాలు జిల్లా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రము, 3. దిలువర్ లష్కర్ S/o.అక్కాస్ లష్కర్, 27 సం.లు, ముస్లిం, దేబెంద్ర చంద్ర దెయ్ రోడ్, టాంగ్రా, సౌత్ 24 పరగణాలు జిల్లా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రము.

నిందితుల నుండి పై నేరములకు సంబందించి చోరీ సొమ్ము సుమారు 168 గ్రాముల బంగారు నగలు మరియు నగదు రూ.4,00,000/- అలాగే పై ముద్దాయిలు నేరంకి ఉపయోగించిన రెండు స్క్రూ డ్రైవరులను స్వాధీనం పరుచుకోవడం జరిగినది. చోరీ సొత్తు విలువ సుమారు రూ.11,72,000/-.

నేర చరిత్ర: పశ్చిమ బెంగాల్ రాష్ట్రమునకు చెందిన పై ముగ్గురు ముద్దాయిలు చాలా కాలము నుండి దొంగతనములు చేయుటకు అలవాటు పడి, దొంగతనము చేసిన సొమ్ముతో జల్సాలు చేస్తూ ఎలాంటి కష్టం పడకుండా అల్లరి చిల్లరిగా తిరుగుతూ ఉన్నారు. తెలంగాణా రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం జిల్లాలో పలు దొంగతనముల కేసులలో వారిని గతంలో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినారు. వారు జైలుకు వెళ్ళిన ప్రతి సారి వారి కేసులు పూర్తి అయ్యే వరకు జైలులోనే గడిపి, జైలు నుండి బయటకు రాగానే తిరిగి మరలా యధావిధిగా దొంగతనములకు పాల్పడుతూ ఉన్నారు.

ముద్దాయిల పాత కేసు వివరాలు:

1) Cr.No.563/2018 U/Sec.454, 380 IPC of Warangal Town PS
2) Cr.No.569/2018 U/Sec.454, 380 IPC of Warangal Town PS
3) Cr.No.517/2018 U/Sec.457, 380 IPC of Warangal Town PS
4) Cr.No.7/2019 U/Sec.454, 380 IPC of Warangal Town PS
5) Cr.No.24/2019 U/Sec.454, 380 IPC of Warangal Town PS
6) Cr.No.482/2019 U/Sec.454, 380 IPC of Khammam II Town PS
7) Cr.No.483/2018 U/Sec.454, 380 IPC of Khammam II Town PS
8) Cr.No.484/2018 U/Sec.454, 380 IPC of Khammam II Town PS
9) CrNo.9/2018 U/Sec.454, 380 IPC of Warangal Town PS
10) Cr.No.414/2018 U/Sec.454, 380 IPC of Warangal Town PS

అభినందన:-పై నేరములు చేసిన ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేయడంలో ప్రతిభ చూపిన ఒంగోలు డిఎస్పీ నాగరాజు, ఒంగోలు తాలూకా సి.ఐ వి.శ్రీనివాసరెడ్డి, ఒంగోలు తాలూకా ఎస్సై M.దేవకుమార్, ఎస్ఐ పి.శరత్‌బాబు,ఏఎస్సై కె.సురేష్ (పొదిలిపీఎస్), ఒంగోలు తాలూకా పీఎస్ హెచ్‌సీలు కె.రామకృష్ణ, ఆర్.రాంబాబు, పీసీలు కె.రవికుమార్, సీహెచ్ అంజిబాబు (సీసీఎస్). IT core PC మాలిక్, FB PC M. సురేష్ రెడ్డి జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి ప్రశంస పత్రాలను అందచేసినారు.


PRAKASAM POLICE
ONGOLE TALUKA PS


PRAKASAM POLICE
ONGOLE TALUKA PS


PRAKASAM POLICE
ONGOLE TALUKA PS


PRAKASAM POLICE
ONGOLE TALUKA PS


PRAKASAM
POLICE